"జెటార్" హిందుస్థాన్ 535 H.P. డీజిల్ ట్రాక్టర్ మోడల్. తేలికైన ట్రాక్టర్ బడుగులకు కొనుగోలుకు అందుబాటులో. ధర రూ. 12,400/- (పన్నులు, డెలివరీ ఛార్జీలు అదనం)
"జెటార్" హిందుస్థాన్ 50 H.P. డీజిల్ ట్రాక్టర్ మోడల్ అధునాతన లాగుడులతో (పవర్ స్టీరింగ్) ధర రూ. 14,650
(పన్నులు, డెలివరీ ఛార్జీలు అదనం) రెండు కుటుంబాల కొరకును, స్నేహితులు కలసి వాడుకునే విధంగా మరియు మా వ్యవసాయ పరికరాలు : పేజీ : 498.
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
(H. O.) రాజాగోపాలాచారి వీధి, విజయవాడ-2
బ్రాంచీలు: గుంటూరు, కాకినాడ, మరియు గుంటూరు.

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 24

మదరాసు సోమవారం 25-4-1966 ★★ THE ANDHRA PATRIKA 6 పుటలు 10 పైసలు (విమానంద్వారా 14 పైసలు

సినరేజీయన్ యన్ సేన్ & కంపెనీ
కలకత్తా నాంచారకయారు చేయబడినది
ప్రకటనలు
కర్పూర రసాయన
కేలరీ, పొట్టలోని పరోపకారములు ఉపయోగించి చేయుట.
సినరేజీయన్ యన్ సేన్ & కంపెనీ కలకత్తా
అంతర్జాతీయ ప్రసిద్ధి పొందిన ఔషధాలు తయారు చేయుట
అక్షి ట్రేడింగ్ సిండికేట్
కే. లక్ష్మీనరసింహం, విజయవాడ

ప్రజాస్వామ్య సామ్యవాద ధ్యేయంలో ఎటువంటి మార్పులేదు

శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టీకరణ: ఎరువుల కర్మాగారాల విషయంలో విమర్శలకు ప్రధాని సమాధానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24

దేశంలో ప్రజాస్వామ్య ధర్మ విహితమైన సోషలిస్టు సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఈ ధ్యేయంలో ఎటువంటి మార్పు గాని లేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఆకాశవాణిలో మాట్లాడుతూ స్పష్టం చేశారు. ఆ ధ్యేయాన్ని తప్పివడుతున్నట్లు వస్తున్న ఆరోపణలను ఆమె ఖండించారు.

ఈ రేడియో ప్రసంగంలో ప్రధానమంత్రి ఇంకా ఇలా అన్నారు: "ప్రభుత్వం వివిధమైన వితండ వాదాన్నిగాని అంటే పెట్టుకోవలేదు. మేము చెబుతున్న సామ్యవాదం భారతదేశం అవసరాలకు, ఆశయాలకు సంబంధం కల్గినటువంటిది. భారతదేశం పరిస్థితులకు అనుగుణమైనటువంటిది. దేనికీ అప్పటి పుస్తకం మాట" కాదు. గొప్పలు కొట్టుకునే వాగ్దానాలు కూడా దేనికీ జరగకూడదు. ఆచరణను బట్టి అది నిరూపణ అవుతుంది. అయితే ఇది ఏదో ఒక విషయాన్ని గురించి పేర్కొనిన దాన్నిబట్టి ఈ నిర్ణయం జరగకూడదు. ఏకదేశంగా కూడా ఈ మధ్యనివు చేయడం తగదు. మొత్తం మీద సమస్త మీద ఏమి చేస్తున్నది చూసి, దాన్నిబట్టి ఇలా నిర్ణయం అవుతుంది.

శ్రీమతి గాంధి ఈ సందర్భంలో కొత్త ఎరువుల కర్మాగారాలను గురించి సాగుతున్న విమర్శలకు కూడా సమాధానం ఇచ్చారు. ఈ వ్యవహారంలో పాశ్చాత్య రాజ్యాల ఒత్తిడికి లొంగి భారతదేశం "అమ్ముడుపోయినట్లు సాగుతున్న విమర్శ" అసంబద్ధమైనదని ప్రధానమంత్రి వివరం చేశారు.

భారతదేశంలో విదేశీ పెట్టుబడుల అధిక్యం ఏర్పడే లక్షణాలు కన్పిస్తున్నాయన్న విమర్శను కూడా ఆమె ఖండించారు.

"ప్రైవేటు ప్రణాళిక అంతానికి దేశంలో ఏర్పడే ఎరువుల ఉత్పత్తి శక్తిలో 2/3 వంతులు ప్రభుత్వ రంగంలోనే ఉంటుంది. దేశం ఆర్థిక వ్యవస్థను అంతా తీసుకుచూస్తే, మనం పెట్టే పెట్టుబడిలో యీ విదేశీ పెట్టుబడి ఏ మూలకుగాని వస్తున్నట్లు చెప్పడానికి ఉండదు. ముఖ్యంగా ప్రభుత్వ రంగంలో మనం సంకల్పించిన పెట్టుబడిలో పోలిస్తే, ఈ విదేశీ పెట్టుబడి ఎంతో ఉండదు.

విదేశాలనుండి ప్రైవేటు పెట్టుబడులను భారతదేశం కోరుతున్నది. దేశం యొక్క పథకాలకు, ప్రయోజనాలకు భంగం కల్గని విధంగా యీమధ్య జరుగబడుతున్నది. ఎందుచేతనంటే, 197. 71 నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడం మనం లక్ష్యంగా పెట్టుకున్నాము. అందుచేత ఎరువుల కర్మాగారాలను నెలకొల్పడానికి ఇట్లా సంకల్పించాము. ఇది జరిగితే, అప్పుడు మనం స్వయంగా ఈ ఎరువుల ఉత్పత్తిని పెంపొందించుకోగలందులకు సాధ్యమౌతుంది.

బెంగుళూరుబంధ్ నిర్బంధితుల విడుదల

బెంగుళూరు, ఏప్రిల్ 24: బెంగుళూరు బంద్ సందర్భంగా నిర్బంధంలోకి తీసుకున్న ముత్తం 160 మందిని ప్రభుత్వం నేడు విడుదల చేసింది.

ఇంకా నిర్బంధంలో వున్న 12 మందిపై దాఖ్మాదవురు న్యాయవాదులపై విచారణ జరుగుతుందని పోలీసులు అన్నారు.

సైగాన్‌లో ప్రదర్శనలు

సైగాన్, ఏప్రి 24: నడిక్కడ దాదాపు 3 వేల మంది రోమన్‌కాథలిక్కులు దక్షిణ్య వియత్నాం సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు చేశారు.

అధికారంలో వున్న సైనికాధికారులు 'అనార్కిస్టుల'ని, 'పిరికివార'ని వీరు నినాదాలు చేశారు. మధ్య వియత్నాంలో జరిగిన సంఘర్షణల్లో రోమన్ కాథలిక్కులకు రక్షణ కల్పించటంలో సాయిగాన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రదర్శనానంతరం జరిగిన సభలో పలువురు వక్తలు విమర్శించారు.

ప్రభుత్వ హామీల సంఘం సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 24: ప్రభుత్వ హామీలకు సంబంధించిన సంఘం మే 5 మధ్యాహ్నం 3 గంటలకు 6 వ లేదీ ఉదయం 11 గంటలకు శాసన సభ భవనాల్లోని కమిటీ రూంలో సమావేశమవుతుంది.

చిత్తూరు - హైదరాబాదు ఎక్స్‌ప్రెస్ బస్సుకు ప్రమాదం

12 మంది కి గాయాలు

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 23: స్టేట్ ట్రాన్స్పోర్టు కార్పొరేషన్‌కు చెందిన ఒక బస్సు గత రాత్రి సంభవించిన ప్రమాదంలో 12 మంది ప్రయాణికులు గాయపడ్డారు.

ఈ ప్రమాదం ఇక్కడికి 340 కి.మీ. దూరంలో పాణ్యం, నంద్యాలల మధ్య సంభవించింది. చిత్తూరునుండి హైదరాబాద్ వెళ్ళిన ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు ఎదురుగా వస్తున్న లారీకి దారి ఇవ్వడం కొరకు ప్రక్కకు తప్పుకోవడం చక్రాల జారి ప్రమాదం సంభవించింది.

గాయపడినవారిని, చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తీసుకొనివచ్చారు. చిన్నగాయాలు తగిలిన ఇరువురిని చికిత్స చేసి విడుదల చేశారు. మిగతా 7 గురిని హాస్పిటల్‌లోనే ఉంచి చికిత్స చేస్తున్నారు. వీరి పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని తెలుస్తున్నది. చికిత్స పొందుతున్నవారిలో కడపజిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ పి. జనిరెడ్డి కూడ ఉన్నారు.

సంజీవరెడ్డితో ఏ. సి. సుబ్బారెడ్డి ఆంతరంగిక చర్చ

హైదరాబాద్, ఏప్రిల్ 24. ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి రెవిన్యూ మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి నేటి మధ్యాహ్నం శ్రీ సంజీవరెడ్డిని అతిథిగృహంలో కలుసుకొని ఆంతరంగిక సమాలోచన చేశారు. 20 నిమిషాలు అనంతరం శ్రీ సుబ్బారెడ్డి బయటకు వచ్చారు. తరువాత రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి 15 నిమిషాల సేపు సంజీవరెడ్డితో మాట్లాడారు.

కేంద్ర ఎన్నికల సంఘం: సంజీవరెడ్డి పోటీ?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 24: అఖిలభారత కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం సభ్యత్వానికి పోటీ చేసే విషయమై తాదింకా ఆలోచించలేదని కేంద్ర రవాణా, పౌర విమానయాన శాఖలమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ చెప్పారు. అయితే పోటీచేసే సావకాశం లేకపోలేదంటూ పోటి చేయవలసిందిగా మిత్రులు కోరితే అప్పుడు విషయాన్ని ఆలోచించనున్నట్లు శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

లేక్‌వ్యూ అతిథి గృహంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘంలోని అయిదు ఖాళీలకు ఎన్నికలు మే మూడవవారంలో బొంబాయిలో జరిగే అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో జరుగుతాయని ఆయన అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సభ్యత్వం కోసం ప్రచారం ప్రారంభించినవారు కొందరు వుండి వుండవచ్చునని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నందున తాము తరచుగా రాష్ట్రములను సందర్శించవలసివున్నట్లు కేంద్రమంత్రి తెలియజేశారు.

స్థానిక సంస్థల నియోజకవర్గముల నుండి శాసనసభ్యుల ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయం చేయడానికి రేపే జరిగే ప్రదేశ్ ఎన్నికల సంఘం సమావేశంలో పాల్గొనే నిమిత్తం శ్రీ రెడ్డి ఇక్కడికి వచ్చారు. ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి రెవిన్యూమంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి విమానాశ్రయంలో పలికి స్వాగతం చెప్పారు.

పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎ. బ్రహ్మయ్య, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడి విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు కేంద్రమంత్రిని కలుసుకున్నారు.

కేంద్రమంత్రి మరల మే 7 వ తేదీన ఇక్కడికి వచ్చి 8 వ తేదీన ఢిల్లీ వెడతారు. మరల 12 వ తేదీన వచ్చి 13, 14 తేదీలలో కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తారు. 15 వ తేదీన రాజధానిలో మకాం. 16, 17 తేదీలలో పనాలి తాలూకాలో పర్యటిస్తారు. 18 న తిరుపతిలో జన్మదినోత్సవం చేసుకుంటారు. బొంబాయిలో అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశానంతరం 25 వ తేదీన కర్నూలు వెడతారు. అక్కడ మంత్రి రాష్ట్ర రాజకీయ ప్రముఖులను కాకినాడ వెళ్ళి 29 న హైదరాబాద్ చేరి మే 30 న ఢిల్లీ వెడతారు.

సోవియట్ కొత్త రాకెట్

అమెరికాలో అనుమానం

వియన్నా, ఏప్రిల్ 24: రాకెట్లను రిజర్వుతో రాకెట్లను రష్యా జనిపెట్టనంటి సోవియట్ రక్షణ మంత్రి చెప్పిన దానిపై వివిధ దేశాలలోను వూహాగానాలు ప్రారంభమైనాయి. రాకెట్లను దెబ్బతీసే రాకెట్లు ఉత్పత్తి అవుతున్నాయా అని కొందరు ఆలోచించుకుంటున్నారు.

కాని అమెరికాలోమాత్రం రష్యామంత్రి మాట కొంత శంకిస్తున్నారు. అమెరికా కూడా ఇటువంటి పద్దతి రాకెట్లను వృద్ధిచేయడానికి ప్రయత్నాలు చేస్తూనేవుంది. కాని ఈ కృషిలో అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలు కష్టాలను పురస్కరించుకొని సోవియట్ యూనియన్ యీ కృషిలో ముందుకు పోగల్గిందన్న పెద్ద మాటను అమెరికాలో రక్షణ నిపుణులు శంకిస్తున్నారు.

అయితే బుడాపెస్ట్ స్కంధావారంలో రష్యా విదేశాంగమంత్రి ఎల్లడీం న యీ విషయాన్ని గురించి అమెరికా రక్షణశాఖ అధికారులు ఎటువంటి వ్యాఖ్యానమున్నూ చేయడం లేదు.

మార్షల్ మాలినోవిస్కీ బుడాపెస్ట్‌లో స్కంధావారం ప్రమంగంలో "మేము రాకెట్లతో కొట్టే నిపుణ విధానాన్ని పద్దతిని ప్రవేశపెట్టామన్న. సైటర్ విమానము మిత్రములను దెబ్బతీసే పద్దతిని సృష్టించాము" అన్నట్లు ఎంగిరీ వార్తాసంస్థ తెలుపుతున్నది.

'నాటో' నుండి ఫ్రాన్సు నిష్క్రమణ: ఐరోపాలో తీవ్ర సంఘటన

ఉత్తర వియత్నాంలో అమెరికా విమాన నష్టాలు

సైగాన్, ఏప్రిల్ 24: ఉత్తర వియత్నాంపై మున్ను జరిపిన దాడుల సమీక్షలో రెండు అమెరికన్ జెట్ విమానాల నష్టాన్ని వాయుదళ యిక్కడ ప్రకటించారు. విమాన చోదకుల ఆచూకీ తెలియుటంలేదు.

గత సంవత్సరం ఫిబ్రవరి 7 వ తేదీనుండి ముప్పు బుధవారంవరకు మొత్తం 215 విమానాలు అమెరికా ఎస్కవేడ్రన్లు సైనికాధికారి ఒకరు నిన్న యిక్కడ వెల్లడించారు.

సైగాన్ పరిసరాలలో విడుదల్కాంగ్ గెరిల్లాల మార్కెట్‌పై జేతి బాంబులు విసిరిన ఫలితంగా 20 మందికి గాయాలు తగిలాయి. గెరిల్లాలు ఒక యింటిలో దూరి ఉండులోనున్న వ్యక్తి నొకనిని యటకు లాగి కాల్చి చంపారని వారంతా కనబడకుండా పోయారని తెలుస్తోంది.

పదియిలో ఉండగా సెప్టెంబరులో జరిగే ఎన్నికల సందర్భంగా వోటింగ్ ఏ పద్దతిలో ఉండాలన్న విషయాన్ని అక్కడ ప్రభుత్వానికి వివిధ పక్షాల నాయకులకు మధ్య సంప్రతింపులు ప్రారంభమైనాయి.

అమెరికన్ ఆందోళన

వాషింగ్టన్‌నుండి వస్తున్న వార్తలను బట్టి వియత్నాం యుద్ధ పరిస్థితిపట్ల అమెరికన్ పౌరులు చాలా ఆందోళన చెందుతున్నారని అయితే యీ పరిస్థితిని ఎదుర్కొనడంలో శ్రీ జాన్సన్ యొక్క శక్తి సామర్థ్యాలపై విశ్వాసం మాత్రం వారికి యథాతథంగానే ఉన్నదని ఎఫ్.డి.పి. అభిప్రాయపడింది.

వియత్నాం యుద్ధ పరిసమాప్తి కాలేదని అధ్యక్షుడు జాన్సన్ వాంచిస్తున్నారని అయితే గౌరవప్రదమైన పరిష్కారమార్గమే యింకా కనబడడంలేదని అమెరికన్లు భావిస్తున్నట్లు యిటీవల జరిగిన 'ప్రజాభిప్రాయ సేకరణ'లో తేలింది.

ఆస్ట్రేలియా సైనికులు

వియత్నాంలో 12 కమాండో 'డ్యూటీ' అనంతరం ఆస్ట్రేలియా ఖండిత బెటాలియన్ జాన్ వెలో స్వదేశానికి తిరిగి వస్తున్నట్లు కాన్‌బెర్రాలో ప్రకటించారు.

అమెరికా రాయబారి శ్రీ బోల్లెన్ వ్యాఖ్యానం: ఫ్రాన్సుకు రెండు కారణాలు వున్నట్టు వివరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 24: 'నాటో'కూటమి నుండి ఫ్రాన్సు నిష్క్రమించటం రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఐరోపా చరిత్రలో జరిగిన అతిముఖ్యమైన సంఘటన కావచ్చునని వమనుకి అమెరికన్ రాయబారి శ్రీ చార్లెస్ బోల్లెన్ అభిప్రాయపడినట్టు నిన్న ఇక్కడ వెల్లడైంది. ఈయన ఫ్రాన్సులో అమెరికా రాయబారిగా వున్నారు.

ఈ నిష్క్రమణ వల్ల దీర్ఘకాలం వరకు 'నాటో' పరాపాటికి పెద్దపెట్టున్న పోని కలుగవచ్చునని, కాని మొత్తం మీద 'నాటో' అస్తవ్యస్తంగా లేదని, 'నాటో'లోని మిత్ర దేశాలు సమైక్యంగా నిలబడి వున్నాయని అయన వుద్ఘాటించారు. మొత్తం మీద సైనిక దృష్ట్యా 'నాటో' స్వరూపం ఇదివరలో ఎంత బాగున్నదో ఇప్పుడు కూడా అంత బాగున్నదని ఆయన తెల్పారు.

మార్చి 17 వ తేదీన విదేశాంగ వ్యవహారాల సంఘం తాలూకు ఉపసంఘం రహస్య సమావేశాన్ని జరిపినప్పుడు ఆయన ప్రసంగించారు. ఆయన ప్రకటన తాలూకు బాగాలను నేడు విడుదల చేశారు.

రెండు ప్రాథమిక కారణాలవల్ల 'నాటో' నుండి ఫ్రెంచివారు వైదొలగటానికి ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ చార్లెస్ డిగాల్ నిర్ణయించుకున్నట్టు తాను భావిస్తున్నానని శ్రీ బోల్లెన్ తెల్పారు. అవి (1) నాటో యంత్రాంగం పాలిస్తే నిరుపయోగమైనదని ఫ్రాన్సు భావించటం (2) ప్రస్తుతానికి ఐరోపాలో రష్యా దురాక్రమణ ప్రమాదం మటుమాయమైందనే విశ్వాసం.

ఫ్రాన్సు కలిగివున్న ఈ వుద్దేశాలతో అమెరికా ఏకీభవించలేదని శ్రీ బోల్లెన్ అన్నారు.

సైనిక దృష్ట్యా, డిగాల్ నిర్ణయం ఫ్రాన్సుకు ప్రమాదాన్ని తెచ్చిపెట్టడం లేదని అయన వుద్ఘాటించారు. ఫ్రాన్సు అట్లాంటిక్ కూటమి రక్షణలో వున్న జర్మనీకి పడమరగా వున్నది. ఫ్రాన్సులో కాలుపెట్టాలంటే జర్మనీ మీదుగా తప్ప ఎవరూ వెళ్ళలేరని శ్రీ బోల్లెన్ అన్నారు. వెల్లాడి. 19 న తిరుపతిలో జన్మదినోత్సవం

మహిళా బృందం చేహిమాలయ పర్వతశిఖరం అధిరోహణం

కుమారి పుష్పా నాయకత్వాన పోల్ టాంగ్ శిఖరంపై జాతీయ పతాకం ప్రతిష్ఠాపన

డార్జిలింగ్, ఏప్రిల్ 24: పర్వతం డార్జిలింగ్ కోక్‌టాంగ్ (20166 అడుగులు ఎత్తు) ని గత 18 వ తేదీన ఒక మహిళా బృందం అధిరోహించిందని డార్జిలింగ్‌లోని హిమాలయా పర్వతారోహణ సంస్థ ప్రిన్సిపాల్‌కు నేడు టెలిగ్రాం అందింది.

మిస్ పుష్పాలధవాల్ నాయకత్వాన గల ఈ బృందంలో అందరూ మగువలే. ఈ బృందంలో మిస్ పీస్ అగర్వాల్ (బృందపు ఉప నాయకురాలు డాక్టరు) మిస్ గిరాషా (పేరు ముగ్గురూ బొంబాయికి చెందినవారు. మిస్ ప్రమీస్‌శ్మ (నంజాబ్) మిస్ లాక్పి షెర్పా (డార్జిలింగ్)లు సభ్యులు. వీరి వెంట షర్పాల్ తెంబ్రలోబ్ సాంగ్ ఛాగ్రే (షెర్పాలు) కూడ పర్వతారోహణ చేశారు.

ఈ బృందంవారు పర్వతాగ్రాన భారతజాతీయ పతాకమూ బొంబాయి పర్వతారోహకుల క్లబ్ పతాకను ప్రతిష్ఠించారు.

వీరు పర్వతాగ్రం పైన దాదాపు ఒకగంట కాలం ఉండి తాకోలెట్లు, బొంబాయి నుండి తీసుకెళ్ళిన ఫోటోలు తీయడమే కాక బృందం సభ్యుల పేర్లు, షెర్పాల పేర్లు రాసిన ఒక లెటర్‌పాడ్ గల నంచిని పర్వతాగ్రంపై వదలి తిరిగివచ్చారు.

ఈ పర్వత యాత్ర ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది.

ఆంధ్ర, మైసూర్‌ల పరస్పర సమస్యలు

ఉభయరాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చ

హైదరాబాదు, ఏప్రిల్ 28: ఆంధ్రప్రదేశ్ మైసూరు రాష్ట్రాల పరస్పర సమస్యలు అవసరాలు గురించి నేడు ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చించారు.

మైసూరునుంచి నీరు విద్యుచ్ఛక్తి సరఫరా ఆంధ్రనుంచి మైసూర్‌కు బియ్యం సప్లయి మొదలైన విషయాలు యీ సందర్భంలో చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ చర్చలలో మైసూరు పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్‌కూడా పాల్గొన్నారు.

'ఈమధ్యకాలం ముగిసిన అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ మైసూరుకు కావలసిన బియ్యాన్ని సప్లయి చేయడంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎటువంటి సంకోచమూ లేదని మైసూర్ అభ్యర్థనలను పాటించి పరిష్కారం చేశారు.

సోవియట్ ప్రదాని బ్రిటన్ పర్యటన

లండన్, ఏప్రిల్ 23: సోవియట్ ప్రధాన మంత్రి శ్రీ కోసిగిన్ యీ సంవత్సరం ఆఖరులో లండన్ దర్శించవచ్చునని యిక్కడి అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది.

బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ విల్సన్, సోవియట్‌రాయబారి శ్రీ స్మిర్నోవ్‌స్కీల యీ వారం కలుసుకున్నప్పుడు శ్రీ కోసిగిన్ పర్యటనసుగురించి చర్చ జరిగినట్లు తెలుస్తున్నది.

దానికి విస్పష్టం సిద్ధంగానే ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరం చేశారు.

అస్సాం రైలుప్రమాదంలో 39 మంది మరణం

గతరాత్రి ప్రేలుడు సంఘటన వివరాలు

గౌహతి, ఏప్రిల్ 24: తీన్ సుకియా- నవజాల్పాయ్‌గురి ప్యాసెంజెర్ పెట్టెలో జరిగిన ప్రేలుడు ప్రమాదం మూలంగా మరణించిన వారి సంఖ్య 30 కాదనీ, 39 అనీ నేడిచ్చట అధికారికంగా ప్రకటించారు.

రైల్వే సహాయ మంత్రి డా॥ రాం సుభాగ్ సింగ్ నేడు కలకత్తాలో మాట్లాడుతూ యీ ప్రమాదానికి కూడా విధ్వంసక చర్యలే కారణమని తాను భావిస్తున్నట్లు చెప్పారు.

డా॥ సింగ్ యిక్కడకు వస్తారు. ఈ సంఘటన గూర్చి పూర్తి దర్యాప్తు జరిగినప్పుడే అసలు కారణం తెలుస్తుందన్నారు. గౌహతినుంచి డా॥ సింగ్ డిఎమ్‌మాదుగా లుండింగ్‌కు వెడతారు.

దీపూ రైల్వేస్టేషన్ వద్ద గతరాత్రి జరిగిన ప్రమాదంలో మృతిచెందిన వారిలో మరి 9 మంది శౌలిక దేహాలు నేటి ఉదయం కనిపించాయి. ఇతర గాయపడ్డవారిలో 25 మంది పరిస్థితి ప్రమాదభూయిష్టంగా వున్నట్లు తెలుస్తోంది.

సోవియట్ కొత్త రాకెట్

అమెరికాలో అనుమానం

వియన్నా, ఏప్రిల్ 24: రాకెట్లను రిజర్వుతో రాకెట్లను రష్యా జనిపెట్టనంటి సోవియట్ రక్షణ మంత్రి చెప్పిన దానిపై వివిధ దేశాలలోను వూహాగానాలు ప్రారంభమైనాయి. రాకెట్లను దెబ్బతీసే రాకెట్లు ఉత్పత్తి అవుతున్నాయా అని కొందరు ఆలోచించుకుంటున్నారు.

కాని అమెరికాలోమాత్రం రష్యామంత్రి మాట కొంత శంకిస్తున్నారు. అమెరికా కూడా ఇటువంటి పద్దతి రాకెట్లను వృద్ధిచేయడానికి ప్రయత్నాలు చేస్తూనేవుంది. కాని ఈ కృషిలో అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలు కష్టాలను పురస్కరించుకొని సోవియట్ యూనియన్ యీ కృషిలో ముందుకు పోగల్గిందన్న పెద్ద మాటను అమెరికాలో రక్షణ నిపుణులు శంకిస్తున్నారు.

అయితే బుడాపెస్ట్ స్కంధావారంలో రష్యా విదేశాంగమంత్రి ఎల్లడీం న యీ విషయాన్ని గురించి అమెరికా రక్షణశాఖ అధికారులు ఎటువంటి వ్యాఖ్యానమున్నూ చేయడం లేదు.

మార్షల్ మాలినోవిస్కీ బుడాపెస్ట్‌లో స్కంధావారం ప్రమంగంలో "మేము రాకెట్లతో కొట్టే నిపుణ విధానాన్ని పద్దతిని ప్రవేశపెట్టామన్న. సైటర్ విమానము మిత్రములను దెబ్బతీసే పద్దతిని సృష్టించాము" అన్నట్లు ఎంగిరీ వార్తాసంస్థ తెలుపుతున్నది.

'ధరలు పడిపోయేవరకు కరువుభత్యం తగ్గదు'

జగ్‌జీవన్‌రామ్ స్పష్టీకరణ: వేతన మండలుల అవార్డులలో జాప్యం: మంత్రి ఒప్పుకోలు

ఏదరాబాద్, ఏప్రిల్ 24: వాడకపు వస్తువుల ధరలు బాగా పడిపోతేతప్ప సమస్యపరిష్కారమైన పరిస్థితి అలా ఎప్పుడు అవుతుందో కరువు భత్యపు రేట్లను ఎంతమాత్రం తగ్గించటం జరగదని కేంద్ర కార్మిక, ఉద్యోగ పాధిక, పునరావాసశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ స్పష్టం చేశారు.

జవుళి మిల్లులలోని పనివారికి సంస్థపై కరువుభత్యాన్ని తగ్గించాలని కొందరు దక్షిణాది మిల్లు యజమానులు చేస్తున్నారన్న సూచన సమర్థనీయంకాదని నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ, కేంద్రమంత్రి తెలియజేశారు.

బతుకో ఏర్పడే లోటును భర్తీ చేయటానికే కరువుభత్యం యివ్వటం జరుగుతున్నదని, విపరీతంగా పెరిగిపోయిన ధరలు బాగా తగ్గకుండా, కరువుభత్యాన్ని తగ్గించటం సబబు కాదని ఆయన నిశ్చయం చేశారు.

కార్మిక శాసనాల క్రింద తగినంత రక్షణ లేకుండా కార్మికులను వదలివేయటం తగదన్నారు. కార్మికులు నష్టపడ్డప్పుడు సమస్య తీర్పును అడ్జుడికేషన్ కోరవచ్చునని, అలాంటి సందర్భాలలో పారిశ్రామిక న్యాయస్థానాలను (ట్రిబ్యునల్స్) ఏర్పాటుచేసేహక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని ఆయనపేర్కొన్నారు.

ఉత్పత్తి సమసరించి వేతనాలు నిర్ణయించకూడదనే యజమానుల వాదాన్ని సమర్థించ ఆమోదించలేనన్నారు. ఆయుమేమీలేదన్నారు.

కార్మికులకు వేతన మండళులలో ప్రాతినిధ్యం కల్పించబడుతున్నదని చెప్పుతూ, తమ కోర్కెలను గురించి అక్కడ పెట్టవచ్చునని కార్మికులకు మంత్రి సూచించారు.

వేతన మండలి అవార్డులు రావటంలో చాలా కాలయాపన జరుగుతున్న దనటానికి సందేహం లేదన్నారు.

నిరుద్యోగ బీమా పథకం అంత త్వరగా ఎప్పుడు అవకాశం కనిపించటంలేదని మంత్రి తెలిపారు, స్వవ్యవసాయరంగానికి యిది వర్తించదన్నారు.

అవకతవకలవల్లగాని, అసమర్థతవల్లగాని ఒక పారిశ్రామికసంస్థను మూసివేయవలసిన పరిస్థితి తటస్థించినప్పుడు దానిని ప్రభుత్వం స్వీకరించి సమూలాస్థితికి తెచ్చిన అనంతరం తిరిగి అప్పగించవచ్చునని శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలియజేశారు.

ఈ విధానాన్ని దాదాపు పది సంవత్సరాలుగా ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆయన వివరించారు.

ఎరువుల పంపిణీ విధానం పునః పరిశీలన

హైదరాబాద్, ఏప్రిల్ 24: ఆంధ్రప్రదేశ్ సహకార యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. చంద్రశేఖరన్ నిన్న ఉదయం ముఖ్యమంత్రిని కలుసుకొని ఎరువుల పంపిణీ విధానంపై తుది నిర్ణయమివికుచేముందు సహకార యూనియన్ ముఖ్యంగా విధానం వల్ల తినబోతున్న సహకార విక్రయ సంస్థల అభిప్రాయాలను తెలుసుకోవాలని విన్నవించారు.

ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రయివేట్ ఏజన్సీలకు కూడా అప్పగించే ఆవకాశముందన్నట్లు ప్రభుత్వ ప్రతినిధి చేసిన ప్రకటనను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

స్వయంగా ఈ విషయాన్ని పరిశీలిస్తానని ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖరరెడ్డి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.

మలక్‌పేటలో అగ్నిప్రమాదం

3 కట్టెల అడ్డీలుదగ్ధం

హైదరాబాద్, ఏప్రిల్ 24: మలక్‌పేట రైల్వే స్టేషన్‌కు సమీపంలో నేటి తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతమున జరిగిన ఒక పెద్ద అగ్ని ప్రమాదంలో మూడు కట్టెల అడ్డీలు పూర్తిగా తగలబడిపోయాయి.

అగ్నిమాపకదళ అధికారులుమాత్రం తమ వద్దకు సుమారు రెండువేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఈ ప్రమాదం జరిగిన ప్రాంతంలో దాదాపు 25 కట్టెల అడ్డీలు ఉన్నాయి. మిగిలిన వానిని అగ్నిమాపక అధికారి శ్రీ పాలకుమ్మల్ పుట్లు కాపాడినట్లు ప్రకటించారు. రామ్ సహచరులతో వెళ్ళి రక్షించారు.

భారతప్రభుత్వానికి, రైల్వేలకు లఘుపరిశ్రమల సామాగ్రులు: ఏటా రు 115 కోట్ల కొనుగోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: దేశంలో బాగా అభివృద్ధి చెందిన లఘు పరిశ్రమలు, ముఖ్యంగా భారత ప్రభుత్వాన్ని రైల్వేలకు ఏడాదికి రు. 105 కోట్ల పైచిలుకు విలువగల స్టోర్ సామగ్రులను సరఫరా చేస్తున్నాయి.

లఘు పరిశ్రమలకు ప్రభుత్వ సంస్థ కొట్టులను సంపాదించి పెట్టటంలో జాతీయ లఘు పరిశ్రమల సంస్థ ప్రముఖ భూమిక నిర్వహించింది. ప్రభుత్వం కొనే సరుకులను వాటిని వర్గాలుగా విభజించటమైంది.

1. పెద్ద పరిశ్రమల రంగంలోమాత్రమే ఉత్పత్తి చేయగలగటం సాధ్యం అయ్యేవి.
2. ప్రధానమైన కంట్రాక్టులకు పెద్ద తరహా సంస్థలు కావలసి ఉండి, చిన్న తరహా పరిశ్రమలనుంచి వేరే భాగాలు కొనటానికి పెద్ద కంట్రాక్టర్లకు వంచి అవకాశమిచ్చేవి.
3. పెద్ద పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు రెండూ సమానంగా చేయగలిగే మిగతా సరుకులు.
4. కేవలం చిన్న తరహా పరిశ్రమలనుంచి మాత్రమే సేకరించటానికి ప్రత

కవి సమ్రాట్‌ను విశ్వంలో! టాగోరు కళ్ళనృత్యం మనుషుల్ర తరాటి కావ్యంపిను విద్యా సంతరుం కాళ్ళేశం లెక్కలూ పిల్లాల కార్డు (శామతు, జాతు.(కాలే 1/15,గుంటూరు.)

ఏజెంట్లు కావలెను

మా బనారస్ తివాసీలు, బెడ్‌షీట్లకు, కమిషన్ పద్ధతిపై ఏజెంట్లు కావలెను.
King Weaving Factory,
Bhavani P.O., (via)Erode, S.Ry

ఔషధములు

నారసింహ లేహ్యము

మేహము, దిక్కాక, నిస్సత్తువలను హరించి శక్తివృద్ధిని, బలమును కలిగించును. 20 తు. డబ్బి రు. 4—00; రోజావున్న లేహ్యం— అజీర్ణమును, మలబద్ధమును హరించి చక్కగా కాంతిరోచన మగును. 15 తు. రు. 1—50
పి.సి.వి. అండ్ కో, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

మింక్స్
సిరాలు
బుక్ చేయుటకు
అనుభవము కలిగిన
సేల్సుమన్ కావలయును.
వివరములకు : ఫోన్: 2113
మింక్స్ ప్రొడక్ట్సు,
మ్యూజియం రోడ్, విజయవాడ-2.
ప్లాస్టిక్సులు లేని పట్టణములలో స్టాకిస్టులు కావలయును.

జపాన్ ట్రాన్సిస్టర్లు
టేప్ రికార్డర్లు
టెలివిజన్ సెట్లు
ఫ్యాక్టరీ ట్రైనింగ్‌పొందిన నిపుణులచే రిపేరు చేయబడును.
మూర్తి & కో.,
అధికారము పొందిన డీలర్లు,
బీసెంట్ రోడ్, విజయవాడ-2
విన్నారా! మీ రాష్ట్రో మీడియంవేవు రేడియోలో సిలోన్ కూడా వినవచ్చును ఇందుకుఖర్చు రు. 10 మాత్రం

కృతజ్ఞత

తాళోలు పంచాయతీ సమితికి వెందిన లక్కవరం గ్రామములోని "శ్రీ మంగిన వెంకటస్వామి (బదర్స్ మెమోరియల్" ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నూతన భవనమునకు తే. 16—4—66 న
ముఖ్యమంత్రి
శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి
గారు ప్రారంభోత్సవము చేసిన సందర్భములో మా ఆహ్వానము మన్నించి విచ్చేసిన పెద్దలకు లుభాకాంక్షల వందచేసిన ప్రముఖులకు మా కృతజ్ఞతాభివందనములు. ఇట్లు,
మంగినవారి కుటుంబము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటన

1949 వ సముద్రపు వైపు ఫిరంగి కాల్పుల అభ్యాస చట్టం (1949 వ 8 వ కేంద్ర చట్టం) 3వ సెక్షన్‌లోని 1 వ పబ్లిక్ నోటిఫికేషన్ క్రింద, షెడ్యూలులో తెలిపిన ప్రాంతాలపై సముద్రం వైపు 26-4-1966, 25—5—1966, 28—6—1966, 27—7—1966, 25-8-1966, 27—9—1966, 26—10—1966, 29-11-1966 & 28-12-1966 తేదీలలో ఉ॥ 8-00 గంటలనుంచి 11-00 గంటల వరకు, సాయంత్రం 6-00 గంటల నుంచి రాత్రి 8-00 గంటల వరకు ఫిరంగి కాల్పుల అభ్యాసాన్ని సాగించే అనుమతిని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ యిచ్చారు.

షెడ్యూలు

సముద్రపువైపు ఫిరంగి కాల్పుల అభ్యాసానికి అనుమతించిన సముద్ర ప్రాంతంలోని భాగము, దానికి అనుకుని వున్న తీరము:—

అ. భూప్రాంతము :

విశాఖపట్నం—2, మహారాణిపేటలో కోస్టు బ్యాటరీలో చేరివున్న మొత్తం భూప్రాంతం.

ఆ. సముద్ర ప్రాంతం :

పశ్చిమదిశ : విశాఖపట్నం బ్యాటరీవద్ద 17° 42' 08" అక్షాంశ, 83° 18' 34" రేఖాంశల నుండి నైరుతిదిశగా 17° 41' 30" అక్షాంశ, 82° 18' 07" రేఖాంశల సంగమ బిందు వరకు గీసిన సరళరేఖ.

దక్షిణదిశ: 17° 41' 30" అక్షాంశ, 83° 18' 07" రేఖాంశల నుండి 17° 34' 04" అక్షాంశ, 83° 18' 07" రేఖాంశల సంగమబిందువువరకు గీసిన సరళరేఖ.

తూర్పు దిశ : 17° 30' 30" అక్షాంశ, 83° 18' 07" రేఖాంశల నుండి 17° 34' 04" అక్షాంశ, 83° 30' 18" రేఖాంశల సంగమ బిందువువరకు గీసిన సరళ రేఖ.

ఉత్తర దిశ : 17° 34' 04" అక్షాంశ, 83° 30' 18" రేఖాంశల నుండి 17° 46' 04" అక్షాంశ, 83° 32' 04" రేఖాంశల సంగమ బిందువు వరకు గీసిన సరళ రేఖ.

(ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఉత్తర్వులపై ఆయన పేరిట.)
(సం) వజ్యుద్ బాషిమ్ అలీ,
ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి.

ఖిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ విస్తరణలో జాప్యాలు

ప్రభుత్వరంగపు సంస్థల సంఘం విచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : ఖిలాయ్ ఉక్కు కర్మాగారం ఉత్పత్తిని 25 లక్షల టన్నులకు విస్తరించేపనులో స్థానికంగా కొన్ని యంత్రశాలల నిర్మాణంలో జాప్యం కనుక 5 నుంచి 23 మాసాలవరకు ఆలస్యం జరుగగల్సునని ప్రభుత్వరంగపు సంస్థల పరిశీలక సంఘం సూచించింది.

1965 నవంబర్‌నాటికు పూర్తి చేసిన కొన్ని యంత్రశాలల విషయంలో 4 నుంచి 17 మాసాల వరకు జాప్యం జరిగిందని లోక సంఘం బయట పెట్టింది.

ఈ కర్మాగారం విస్తరణకు కావలసిన ఆయుధపరి లను ఉక్కు సమ్మలు చేయటంలో దూరదృష్టిగాని, ఆర్థికగాని ప్రదర్శించనందుకు లోక సంఘం విచారం తెలిపింది.

ఈ 22 వ లోక్ సభను సమర్పించిన 13 వ నివేదికలో లోక సంఘం పై విషయాలు చేసింది.

మైసూరుకు ధాన్యం అక్రమ రవాణా

గద్వాలలో 12 మంది అరెస్టు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 22: మహబూబ్ నగర్‌జిల్లా గద్వాల్‌నుంచి మైసూర్ రాష్ట్రానికి నిన్న 3500 రూపాయల విలువగల 70 బస్తాల ధాన్యం అక్రమంగా రవాణా చేస్తున్న దన్నిఆరోపణపై, రాష్ట్ర నేరపరిశోధకవిభాగం పోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ శాంతకుమార్ 12మంది వ్యక్తులను అరెస్టు చేశారు.

నిందితులు 12 మందిని గద్వాల మొదటి తరగతి మేజిస్ట్రేటుముందు హాజరుపరచినట్లు నేడిక్కడకు అందిన వర్తమానంద్వారా తెలుస్తున్నది. 9 మందికి 6 వారాలవంతున జైలుశిక్ష విధించబడినది. ధాన్యంబస్తాలను ప్రభుత్వం దాఖలు పరచుకొనింది.

శ్రీ ధాపా గౌరవార్థం గవర్నరు విందు

మద్రాస్, ఏప్రిల్ 24 : నేపాల్ మంత్రి మండలి అధ్యక్షుడు శ్రీ సూర్య బహదూర్ థాపా గౌరవార్థం మద్రాస్ గవర్నరు నివ్వరాత్రి రాజభవన్‌లో విందు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం, పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ వెంకటసుబ్బారెడ్డియార్ హైకోర్టు న్యాయమూర్తులు, నగరంలోని దౌత్య ప్రతినిధులు విందుకు వచ్చిన వారిలోఉన్నారు. ప్రభుత్వం తరపున, గవర్నర్ శ్రీ ధాపాకు తంజావూరు పల్లెమనుష్యులు మంత్రి శ్రీమతి థాపాకు దంతపు సగల పెట్టెను బహూకరించారు.

రక్షణ పరికరాల ఉత్పత్తి!

ప్రభుత్వరంగంలోని ఇతర పరిశ్రమల వినియోగం

ప్రయివేట్ రంగం సహకారంకూడా ఇతోధికంగా పొందనున్నట్టు థామస్ వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు ఏప్రిల్ 24: అయుధాల ఉత్పత్తికి కొత్త కర్మాగారాలు నిర్మాణం చేసి బలులు ఖర్చుచేస్తే వానిని అభివృద్ధి చేసి విస్తరించుటకు ప్రధాన్యం ఇవ్వనున్నట్టు రక్షణ పరికరాల ఉత్పత్తికి హిందుస్థాన్ యంత్ర పరికరాల లాంటి సంస్థలను నియోగించనున్నట్లు కేంద్ర రక్షణ ఉత్పత్తి సహాయ మంత్రి శ్రీ వి. వి. థామస్ చెప్పారు.

నిన్న పత్రికాహ్వానం రాజభవన్‌లో ప్రతిపాదనలతో పాట్లాడుతూ అయుధ పరికరాల ఉత్పత్తిలో ప్రయివేటురంగం కూడా మరింత ఇతోధికంగా పాలుపంచుకోవలసి నిర్ణయించినట్టు కూడ శ్రీ థామస్ అన్నారు.

ఆర్డిన్స్ ఫాక్టరీలు, ప్రైవేటు రంగంలో పనిగలవే పనిచేస్తూ రాష్ట్రప్రభుత్వం మంచి నిర్మాణాత్మక ప్రతిపాదనలు కేంద్రానికి అందలేదని ప్రైవేటు సెక్టర్ పారిశ్రామిక పరిస్థితి గురించి ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వం చేసే ప్రతిపాదనలు జాగ్రత్తగా పరిశీలించనున్నట్టు శ్రీ థామస్ చెప్పారు.

క్రమంగా ప్రైవేటు కర్మాగారం సంఘటన అభివృద్ధి జరుగుతుందని కూడాట్టిన్న పారిశ్రామిక ఎస్టేట్‌లో మిషన్ టూల్ కార్మాగారాలను నిర్మాణం చేయనున్నట్టు కేంద్ర సహాయమంత్రి చెప్పారు.

దిగుమతి ప్రత్యామ్నాయాల అన్వేషణ కార్యక్రమంలో ఇంతవరకు జరిగిన కృషి ప్రోత్సాహకరంగా వున్నట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తిరుచిరాపల్లి అయుధ కర్మాగారంలో ఉత్పత్తి ఈ సంవత్సరం ప్రారంభం అగలదని శ్రీ థామస్ చెప్పారు.

హైదరాబాద్‌లోని మూడు సంస్థలు డిఫెన్సు మెటలర్జికల్ ఎస్టాబ్లిషెస్ పరిశోధనా శాలలను డిఫెన్సు లీసర్చ్ డెవలప్‌మెంట్ ఇంజినీరింగ్ లాబొరేటరీలను క్రమంగా ఒకేచోట చంద్రయన్‌గుట్టకి మార్చుతున్నట్టు శ్రీ థామస్ చెప్పారు.

ఖనిజ ఉపయోగం శ్రీ థామస్ ఈ సంస్థలను సందర్శించారు.

హిందూస్థాన్ వీరోవాటిక్సు లిమిటెడ్ సంబంధించి జరుగుతున్న పనికి నిర్మాణపట్ల కేంద్రమంత్రి సంతృప్తిని వెల్లడించారు. ఈ కర్మాగారమును మహమాలు ఎక్స్‌ప్లోజివ్స్ ఉత్పత్తికి వీలుగా రూపొందించినట్టు అయన తెలియజేశారు.

మిగ్ విమానాల ఉత్పత్తి గూర్చి మాట్లాడుతూ ఉత్పత్తి కార్యక్రమంలో మొదటిదశ ప్రారంభమైందని 1968—69 లో మిగ్ విమానాల భాగాలు పరికరాలు చాలావరకు దేశంలో దొరికే వస్తువులతో తయారు కాగలవని శ్రీ థామస్ తెలియజేశారు.

ప్రభుత్వ సిబ్బందిలో 7½% తగ్గింపు

1200 మందికి ఉద్యోగాలు పోయే సూచన

మద్రాస్, ఏప్రిల్ 23 : రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో సుమారు 7 శాతానికి ప్రభుత్వము చేసిన ఉత్తర్వు పరిణామంగా 1200 మందికి ఉద్యోగాలు పోవచ్చునట్టు తెలుస్తోంది. అయితే ఉత్తర్వు 14 గురికి మించి సహాయాలు పొందుతున్న కార్యాలయాలకు మాత్రమే వర్తిస్తుంది. అదనపుపని తీసివారు రాసున్న కొలది పోస్టులో మంతనాలు ముగించుకొని మార్చి 31 వ తేదీకి ఖాళీలో సర్దుబాటు చేస్తారు. ప్రభుత్వ సిబ్బందిలో 7½% తగ్గింపు వలన ఎంత మంది ఉద్యోగులు తొలగింపబడుతారు అనే విషయం ఇంకా తేలవలసి వుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇప్పటికే ఖాళీగా వున్న పోస్టులు భర్తీ చేయరాదు. ఇప్పటికే పనిచేస్తున్నవారు ఉద్యోగాలు వదిలి వెళ్ళిపోతే వారి స్థానాలలో కొత్తవారిని నియమించరాదు

పశ్చిమ బెంగాల్‌లో 130 మంది ఉపాధ్యాయుల విడుదల

కలకత్తా, ఏప్రిల్ 24: పశ్చిమబెంగాల్‌లో దేశరక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలోనున్న 130 మంది ఉపాధ్యాయ విడుదలను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. వీరిలో ఒక పార్టు మెంటు సభ్యుడు—డా. కరుణ్‌రాయ్—మరో 7 గురు శాసనసభ్యులు వున్నారు. వీరంతా అతివాద కమ్యూనిస్టు పార్టీకి చెందినవారు. వీరు 1962 నుండి నిర్బంధంలో వున్నారు.

ఇకపోతే యిప్పుడు నలుగురు శాసనసభ్యులు, ఒక పార్లమెంటు సభ్యుడితో సహా మొత్తం 89 మంది ఉపాధ్యాయులు నిర్బంధంలో వున్నారు.

రాజస్థాన్‌లో

దేశరక్షణ నిబంధనల క్రింద నిర్బంధంలో మన్న వారినందరిని విడుదల చేస్తూ రాజస్థాన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీరు మొత్తం 42రు. మరో 43 మంది అరెస్టు ఇంకా నిర్బంధంలో వున్నారు.

వీరుగాక అసెంబ్లీకాకుండా ప్రజ్ఞనింగా వుంటున్న మరొకరు మరొక్కరు గల వారంటున్న ప్రభుత్వం ఉపసంహరించింది.

ఇప్పుడు యీ 85 మంది ఉపాధ్యాయుల విడుదలతో, రాజస్థాన్‌లో ఒక్కరు కూడా నిర్బంధంలో లేని అధికారులు లేనారు.

ఒరిస్సాలో

నిర్బంధంలోనున్న 10 మంది అతివాద కమ్యూనిస్టు ఉద్యోగులతో 8 మందిని విడుదల చేస్తూ, ఒరిస్సా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో ఒరిస్సా అతివాద కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బసుమాలిదాస్ కూడా వున్నారు.

జగదల్‌పూర్‌లో నిషేధాజ్ఞలు

మరోవారం పొడిగింపు

జగదల్‌పూర్, ఏప్రిల్ 24: మార్చి 25 నుండి అమలులో వున్న సభలు, పూరేగింపులపై నిషేధం విధ్వంసకర్మలకు మరో వారం రోజులపాటు పొడిగించారు. ఈమేరకు బస్తర్ జిల్లామేజిస్ట్రేటు ఉత్తర్వులు జారీచేశారు.

మధ్యప్రదేశ్ శాసనసభలో అధికారపక్ష ప్రతినిధులు శ్రీ మలకరమ్‌సింగ్, శ్రీ బిటీ లోగా, శ్రీ చైతూరామ్‌లు శ్రీ మొరార్జీదేశాయ్‌కి పంపిన తంతిలో అధికారులలో ఆత్మ విశ్వాసం పెంకొనేందుకు దోహదం చేయడానికి బస్తర్‌ను సందర్శించవలసిందిగా అర్థించారు.

ఇక యిలా వుండగా మరికొందరు అధికారులు వారుకులు ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, బస్తర్ పరిణామ సంఘంలో తమకు పూర్తి విశ్వాసం వుందని ప్రకటించారు. జగదల్‌పూర్ సంఘటనలో శ్రీ భంజదేవ్‌తో సహా, మరణించినవారి సంఖ్య 13 మందికి మించలేదన్నారు. అధికారులు యిప్పుడు వశాత్తు జీవనం గడుపుతున్నారని వీరు అన్నారు.

జనరల్ జె. ఎన్. చౌదరికి కొత్తపదవి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: వచ్చే జూన్ పదవీవిరమణ చేయబోయే భారతదళాధిపతి జనరల్ జె. ఎన్. చౌదరిని కెనడాలో భారత హైకమీషనర్‌గా నియమిస్తారని యిక్కడి అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

అటువంటి అధికార వర్గాలవారు జనరల్ చౌదరి నియామకానికి ఆమోదం తెలిపినట్లు, కెనడాలో ఆయన యీ కొత్త పదవిలో ప్రవేశించబోతున్నట్లు యీ వర్గాలు సూచించారు.

భారత్‌పట్ల కెనడాకున్న స్నేహ సౌహార్ద్ర భావాల దృష్ట్యా అటువంటి ఉన్నత స్థాయి భారత దేశం ప్రముఖుడైన వ్యక్తిని నియమించాలని నిర్ణయించి ఈవిధంగా నిర్ణయం తెలిపారు.



నాగార్జునసాగర్ కొండపై నిర్మించిన ఈ పురావస్తు ప్రదర్శనశాలభవనానికి కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేడు (ఏప్రిల్ 23 వ తేది) ప్రారంభోత్సవం చేస్తున్నారు.

పురాతత్వశాఖ క్యాంపులో ప్రదర్శనశాలల ప్రాధాన్యం

కేంద్రవిద్యామంత్రి చాగ్లావివరణ,నాగార్జునకొండ మ్యూజియం భవనానికి ప్రారంభోత్సవం

నాగార్జునకొండ, ఏప్రిల్ 23 : పురాతత్వశాఖ ప్రదర్శనశాలలను నిర్మించారు. తత్వశాఖ కార్యక్రమంలో ప్రదర్శనశాలలు ఒక ప్రధానాంశమని, త్వరితాలలో లభించే పురాతత్వ వస్తువులు దాచిపుంచటానికిగాదనీ, మన సంస్కృతికి సంప్రదాయానికి చిహ్నాలైనవనీ చూచి ఆనందించే అవకాశం ప్రజలకు పుంచాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా వివరించారు.

ఇప్పుడు రాజులకు రాజధాని, మహాయాన బౌద్ధమతమునకు ప్రధాన కేంద్రం అయిన నాగార్జునకొండ అవశేషాలను భద్రపరచుటకు రు. 9 లక్షలు విలువచేసే ప్రదర్శనశాల భవనమునకు శ్రీ చాగ్లా ప్రారంభోత్సవం జరిపారు. కృష్ణమీద నాగార్జునసాగర్‌డాము నిర్మాణం ఫలితంగా పురావస్తు ప్రాధాన్యం గల ఈ ప్రాంతము నీటిపాలయింది. రెబర్వాయరు నడి మధ్య ఒక దీవిగా ఉండే కొండమీద ప్రదేశిలదు.

'చరిత్రక్రమమును ప్రదర్శించే స్థలాలు బహుకొద్దిగా ఉంటున్నాయి. ఇక్కడ మనం రెండువేల సంవత్సరాల చరిత్ర పరంపరను చూడవచ్చు. రాతియుగమునకు మధ్యయుగమునకు సంబంధించిన వస్తువులను రెండువేల సంవత్సరాల చరిత్రలు ప్రదర్శించే వస్తువులను ఇక్కడే చూడాలుగుతాము. పురావస్తు శాఖవారు అద్భుతమైన పని చేశారు. వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి సహకారం సంపూర్ణంగా లభించింది." అని కేంద్ర విద్యామంత్రి చెప్పారు.

ప్రసంగంలోని ఉత్తమ పురాతత్వ పరిశోధన శాలలలో భారత పురాతత్వ పరిశోధన శాఖ ఒకటని ప్రఖ్యాత పరిశోధకులు మార్టిమర్ వీలర్ వాయుకత్వమున భారత ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిన సంపదంవారు చెప్పినట్లు ప్రారంభంలో శ్రీ చాగ్లా తెలియజేశారు.

నాగార్జునకొండవద్ద ఈ కార్యక్రమానికి రు. 62 లక్షలు ఖర్చు అవుతుంది. ఇందులో ప్రాజెక్టు నిధులనుండి రాష్ట్రప్రభుత్వం 12 లక్షల రూపాయలను తీర్చాయింపారు.

సహాయం విషయంలో కొత్త ఒత్తిడులు

అమెరికా ధోరణిపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో విమర్శలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: భారతకు సహాయం చేసే సందర్భంగా అమెరికా కొత్త ఒత్తిడులు తెచ్చిపెడుతున్నదని విన్న సాయంకాలం జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ కె. డి. మాలవ్య, శ్రీ భగవత్ ఝా ఆజాద్‌లు నిశితంగా విమర్శించారు.

ఆత్మగౌరవానికి భంగం కలిగించే షరతులపై సహాయాన్ని అంగీకరించరాదనీ ఒకవేళ అందువల్ల మన ప్రణాళికను భిన్నం చేసుకోవలసివచ్చినా ఇబ్బందిలేదనీ శ్రీ మాలవీయ అన్నారు. గత 15 సంవత్సరాలుగా చేసిన ప్రయత్నాల ఫలితంగా మరో అయిదుసంవత్సరాలలో ఆర్థిక ఇబ్బందులను తొలగించుకొనవచ్చని ఆశిస్తున్న ఈ తరుణంలో అమెరికా కొత్త షరతులను విధించి చూస్తున్నదని ఆయన విమర్శించారు. ప్రస్తుత విధానాన్ని సవరించటం ద్వారా 10 నుండి 15 శాతం వరకూ అభివృద్ధి సాధించటమా, లేక ఈ పద్ధతినే అంటిపెట్టుకొని అంతకన్న తక్కువ శాతం అభివృద్ధిని సాధించటమా అనేది, ప్రస్తుత సమస్య అనీ, ఒకవేళ ప్రణాళికను చిన్నది చేసుకోవలసి వచ్చినా ప్రధాన ఆర్థిక విధానాలను మార్చరాదని, పనియోగ సమస్తృప్తి విషయంలో అభివృద్ధి గత త్వరించి వ్యవసాయ రంగంలో ఇతోధిక అభివృద్ధి సాధించాలనీ ఆయన అన్నారు.

చర్చ ప్రారంభించిన శ్రీ భగవత్ ఝా ఆజాద్ అమెరికా భవిష్యత్ సహాయం విషయంలో ప్రపంచబ్యాంకు పాత్రను గురించి ప్రస్తావించారు.

భారతదేశపు ప్రస్తుత ఆర్థిక స్థితి తమ స్వప్రయోజన సాధనకు వినియోగించుకోవాలని అమెరికా కన్నులు రెండూ కోరుతున్నట్లుంది అన్న శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ అన్నారు.

శ్రీ ఎ. పి. శర్మ, శ్రీ జి. ఎం. అర్. సుబ్రహ్మణ్యంలు ధరల పెరుగుదలవల్ల ఏర్పడిన ఇబ్బందులను ప్రస్తావించారు.

కలువుభత్యం పెంచటానికి ఏమీ జరుగలేదని శ్రీ శర్మ అన్నారు. సుమల మిల్లు కార్మికులలోనూ, చేనేత కార్యక్రమంలోనూ గల నిరుద్యోగ సమస్యను శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావించారు.

అత్యవసర పరిస్థితి, దేశరక్షణ నిబంధనలను గురించి శ్రీయుతులు జయారాయన్, శ్రీ వారాయన్‌దాస్, రామ్‌సహాయ్, అమాత్‌ప్రసాద్ జైన్, శ్రీమతి లక్ష్మీకాంతమ్మల ప్రసంగం చారు. దేశరక్షణ నిబంధనలనూ అత్యవసర పరిస్థితినీ క్రమంగా తొలగించాలి అంటూ వీరు దేశానికి బయట నుండీ, లోపలనుండీ గల ప్రమాదాలను గురించి హెచ్చరించి వీటిని ఎదుర్కొనటానికి ప్రభుత్వం సిద్ధగా ఉండాలని అన్నారు.

గ్రహణంవల్ల ఆరుగురి మృతి

ఒంగోలు తాలూకాలో సంఘటన

ఎం. ఎల్. ఎ. ప్రకటన

ఒంగోలు, ఏప్రిల్ 23: ఇక్కడికి మూడు మైళ్ళ దూరంలోని కొప్పోలు గ్రామంలో పీటివద్దడివల్ల సదుముగ్గురికి అతిసార వ్యాధి సోకిందనీ, వీరిలో ఆరుగురు చనిపోయారనీ యీ ప్రాంతానికి వెళ్ళివచ్చిన ఆనంతరం శాసనసభ్యులు శ్రీ బి. వి. ఆర్. నారాయణ చెప్పారు. ఈ ప్రాంతానికి తారీలో నీటిని సరఫరా చేయవలసిందని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇంతవరకు నలుగురు చనిపోయినట్లు సమాచారం అయింది అని స్థానికి అధికారులు చెప్పారు. (స్వ.వి.)

పంజాబ్, హర్యానారాష్ట్రాల సరిహద్దు-నిర్ణయానికి సంఘం

మే31వ తేదీలోగా నివేదిక సమర్పించాలని ఆదేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: పంజాబ్,హర్యానా రాష్ట్రాల సరిహద్దులను నిర్ణయించటానికి భారత ప్రభుత్వం ఒక త్రిసభ్య సంఘాన్ని నియమించింది.

ఈ సంఘానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ జయంతిలాల్ చోటాలాల్‌షా అధ్యక్షులు. మాజీ విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎస్. దత్, ట్రాన్స్‌పోర్టు, కమ్యూనికేషన్లు శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఎం. ఫిలిప్‌లు సభ్యులు. శ్రీ దత్ గతంలో కాబినెట్ కార్యదర్శిగానూ, మాస్కోలో భారత రాయబారిగానూ కూడ పని చేశారు.

1966 మే 31వ తేదీ లోపుగా ఈసంఘం తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించవలసి ఉంది.

ఈ సంఘం ప్రస్తుత పంజాబ్ రాష్ట్రంలోని హిందీ భాష మాట్లాడే ప్రాంతాలకూ, పంజాబీ భాష మాట్లాడే ప్రాంతాలకూ మధ్య గల హద్దును పరిశీలించి త్వరలో నిర్ణయం చేయనున్న హర్యానా పంజాబీ రాష్ట్రాల సరిహద్దుల విషయంలో, అవసరమైతే చేయదగిన మార్పులను, సర్దుబాట్లనూ సూచించగలదు.

ప్రస్తుతం పంజాబ్ రాష్ట్రంలో హిమాచల్‌ప్రదేశ్‌తో భాషా పరంగానూ, సంస్కృతీ పరంగానూ సంబంధం కలిగి ఉండి సరిహద్దు నానుకొని ఉన్న పర్వత ప్రాంతపు సరిహద్దులను కూడ ఈ సంఘం సూచించగలదు.

ఈ సంఘం 1961 జనాభా లెక్కల ప్రాతిపదికపైనా, ఇతర కారణాల ఆధారంగానూ భాషా రాష్ట్ర సూత్రాన్ని పాటించగలదని ఈ సంఘ నియామక సందర్భంగా వెలువడిన ప్రకటన వివరించింది.

సరిహద్దులను సూచించటంలో, సరిపాలనా సౌలభ్యం, ఆర్థిక శ్రేయస్సు ధ్యేయాలు, సిద్ధి, రవాణా సదుపాయాలు మున్నగు విషయాలను కూడ ఈ సంఘం దృష్టిలో ఉంచుకొనగలదు. ఈ సంఘం సూచించే సవరణలు ఇప్పుడున్న తాలూకాల విభజనకు సాధారణంగా దారితీయక పోవచ్చు.

ఈ సంఘం తన కార్య విధానాన్ని తానే రూపొందించుకొనగలదు. సమావేశాలు సాధారణంగా ప్రైవేటుగా జరుగుతాయి.

నదీజలాల వివాదంపై ఉన్నతస్థాయి చర్చలు

కేంద్రమంత్రి శ్రీ ఫకరుద్దీన్ అహ్మద్ కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: కృష్ణా—గోదావరి నదీజలాల వివాద విషయమై కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్ యీనెల 26న బొంబాయిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌తో చర్చలు జరుపుతారు. శ్రీ అహ్మద్ గోమవారం సాయంత్రానికి బొంబాయి చేరుకుంటారు.

ఈసమస్యపై శ్రీ నాయక్‌తో నిన్న యిక్కడ కేంద్రమంత్రి ప్రాథమిక చర్చలు జరిపారు.

బొంబాయిలో శ్రీ నాయక్‌తో చర్చల అనంతరం, శ్రీ ఫక్రుద్దీన్ అహ్మద్ హైదరాబాద్, బెంగళూరులు వెళ్ళి ఆంధ్రప్రదేశ్, మైసూరు ముఖ్యమంత్రులతో చర్చలు సాగిస్తారు.

కేంద్ర సహాయమంత్రి డా. కె. ఎల్. రావు బొంబాయిలో శ్రీ అహ్మద్‌తోపాటు చర్చల్లో పాల్గొంటారు

తుంగభద్ర ప్రాజెక్టుపై హైదరాబాద్‌లో చర్చలు

ఇది యిలా వుండగా తుంగభద్ర ఎగువ కాలువకు సంబంధించిన కొన్ని విషయాలను గురించి నే 12 వ తేదీన హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్, మైసూరు ముఖ్యమంత్రులు సమావేశమవుతారని ప్రకటించారు.

ఈ విషయాని బెంగుళూరులో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప వెల్లడించి, నిన్న హైదరాబాద్‌లో ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో సంభాషణలు జరిపామనీ, వచ్చే మే 12 న సమావేశం కావాలని నిర్ణయించుకున్నామనీ అన్నారు. ప్రస్తుతం నిర్మాణంలోనున్న ఎగువకాల్వకు సమాంతరంగా, గేటులు ఎక్కడ వెయ్యాలనేది కూడా యీ సమావేశంలో చర్చించటం జరుగుతుందని, ఆయన అన్నారు.

ఎగువ కృష్ణాప్రాజెక్టు

బెంగుళూరులో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ నిజలింగప్ప రు 120 కోట్ల ఖర్చు కాగల ఎగువకృష్ణాప్రాజెక్టుకు కేంద్రం సహాయం చేస్తే, దానిని నిర్మాణం చేయగల సామర్థ్యం మా రాష్ట్రానికి ఉన్నదనీ అన్నారు.

భారతదేశపు ప్రస్తుత ఆర్థిక స్థితి దృష్ట్యా స్వప్రయోజన సాధనకు వినియోగించుకోవాలని అమెరికా కన్నులు రెండూ కోరుతున్నట్లుంది అన్న శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ అన్నారు.

శ్రీ ఎ. పి. శర్మ, శ్రీ జి. ఎం. అర్. సుబ్రహ్మణ్యంలు ధరల పెరుగుదలవల్ల ఏర్పడిన ఇబ్బందులను ప్రస్తావించారు.

కలువుభత్యం పెంచటానికి ఏమీ జరుగలేదని శ్రీ శర్మ అన్నారు. సుమల మిల్లు కార్మికులలోనూ, చేనేత కార్యక్రమంలోనూ గల నిరుద్యోగ సమస్యను శ్రీ సుబ్రహ్మణ్యం ప్రస్తావించారు.

అత్యవసర పరిస్థితి, దేశరక్షణ నిబంధనలను గురించి శ్రీయుతులు జయారాయన్, శ్రీ వారాయన్‌దాస్, రామ్‌సహాయ్, అమాత్‌ప్రసాద్ జైన్, శ్రీమతి లక్ష్మీకాంతమ్మల ప్రసంగించారు. దేశరక్షణ నిబంధనలనూ అత్యవసర పరిస్థితినీ క్రమంగా తొలగించాలి అంటూ వీరు దేశానికి బయట నుండీ, లోపలనుండీ గల ప్రమాదాలను గురించి హెచ్చరించి వీటిని ఎదుర్కొనటానికి ప్రభుత్వం సిద్ధగా ఉండాలని అన్నారు.

నాల్గవ ప్రణాళికలో పారిశ్రామిక శిక్షణ కార్యక్రమాల విస్తరణ

కేంద్ర కార్మికమంత్రి జగ్‌జీవన్‌రామ్ వెల్లడి: 'అత్యుత్తమరాష్ట్రం'గా మదరాస్‌కు షీల్డుబహూకృతి

మదరాస్, ఏప్రిల్ 24 : గత కొన్ని సంవత్సరాలలోను మన సాంకేతిక సంస్థల శిక్షణ కార్యక్రమాల సంఖ్య బాగా పెరిగిందనీ, అయితే మన దేశంయొక్క విస్తీర్ణాన్ని యీవాడు మనము ఎదుర్కొంటున్న సమస్యల బాహుళ్యాన్ని గమనించినప్పుడు యిప్పటికే సాధించింది. సల్పవనీ, కేంద్ర అర్థిక ఉద్యోగ సాధక పురుషాకాశాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ తెలియజేశారు. వాల్తేరు ప్రణాళికాలంలో యీ సాంకేతిక శిక్షణ సంస్థల కార్యక్రమాలను యింకా ఎక్కువగా వృద్ధి పరచటానికి సంకల్పించటమైనదని, మదాస అఖిల భారత పారిశ్రామిక శిక్షణ సంస్థల పాటవ పోటీలో పాల్గొన రాష్ట్రపతి పిలుపు, అవార్డులు బహూకరించి కేంద్రమంత్రి వెల్లడించారు. ఈరంగంలో అభివృద్ధి సాధించిన మదరాసురాష్ట్రానికి రాష్ట్రపతి రోలింగ్ షీల్డు అభినందించి.

ఆ యీ పారిశ్రామిక వృత్తులలో ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన ఆరుగురు సాంకేతిక నిపుణులకు—మదరాసు (2), కేరళ, ఢిల్లీ (1), పంజాబ్ (1), అస్సాం (1). అవార్డులు బహూకరించబడ్డాయి.

ఈ సాంకేతిక నిపుణులు ఆరుగురిని అంతర్జాతీయ లక్ష్యాభివృద్ధి సంస్థ పథకంక్రింద ఆరుమాసాల ఉన్నత శిక్షణ నిమిత్తం అమెరికాకు పంపుతారు.

ఈ ఆరుగురు నిపుణులు: ఆర్. శ్రీనివాసన్ (మదరాసు—టర్నర్), జి. వాసుదేవన్ (మదరాస్—వెల్డర్), దింజేత్‌పాల (ఆస్సాం—ఫిట్టర్). సూర్‌బిత్‌సింగ్ (పంజాబ్ పవిత్రస్సు.) భగవాన్ ప్రకాశ్ ఢిల్లీ ఎలక్ట్రీషియన్, ఎం. పి. ముకుళీధరన్ ఆచారి (కేరళ—మోల్డర్.)

కార్మికశాఖ కార్యదర్శి శ్రీ పి. సి. మాథ్యూ ఆరంభంలో స్వాగతం పలుకుతూ, ప్రస్తుతం దేశంలోవున్న 357 పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో 113 చోటుల్లో అభ్యర్థులు శిక్షణ పొందుతున్నారనీ, సంఖ్యతోపాటు, అభ్యర్థుల సామర్థ్యం గూడా వృద్ధి చెందేటట్లు చర్యలు తీసుకోవలసి ఉన్నదనీ సూచించారు.

రాజాజీ హాలులో జరిగిన యీ సమావేశానికి మదరాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం అధ్యక్షత వహించారు. ఇప్పుడు కొనసాగుతున్న పారిశ్రామిక అభివృద్ధిని త్రిభుజాకారంలో ఉండే పిరమిడ్‌తోపోలుస్తూ యీ నిర్మాణానికి ఉన్నతస్థాయి సాంకేతికులు అగ్రస్థానంలో ఉండగా పారిశ్రామిక వైద్యులవారు పునాదిగా ఉన్నారని శ్రీ భక్తవత్సలం చెప్పారు.

అత్యున్నతమైన పాటవం దాకా ఉత్తమ నరుకులను ఎగుమతి చేస్తూ, ఎక్కువ విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించాలని ఆయనసలహాయిచ్చారు. సరుకు పరిమాణమేకాక, ప్రతి తనివాడు ఉత్పత్తిచేసే రేటు గూడా పెరగవలసి ఉన్నదన్నారు. వృత్తి నైపుణ్యాలతోపాటు క్రమశిక్షణలో గూడా శిక్షణ గరపటం అవసరమని ముఖ్యమంత్రి చెప్పారు.

మదరాసురాష్ట్రం తరపున పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ కేంద్ర మంత్రిమండలి, రాష్ట్రపతి రోలింగ్ షీల్డును పరిశ్రమిస్తూ తాము యీ షీల్డును శాశ్వతంగా నిలుపుకొని గౌరవిస్తామనీ, దీనిని సరాలుగా శ్రీ కరిం యింకా ఉత్తమ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించటంద్వారా యీ షీల్డును గెలుచుకోటానికి యితర రాష్ట్రాలు ఎక్కువ సమర్థంగా కృషి చేస్తాయనీ ఆశిస్తున్నానని చెప్పారు.

రాష్ట్ర పారిశ్రామిక శిక్షణ సంస్థలలో యిప్పుడు తొమ్మిది చేస్తూనే ఉన్న స్థానాలను నాల్గవ ప్రణాళిక కాలంలో 20 చోటు దాదాపు రెట్టింపు పెంచటానికి కేంద్రం మాత్రప్రయోగా అమోదించిందన్నారు.

సర్వేజనా సుఖినోభవంతు

చేనేతవారి కోరికలు

సోమప్ప పిఏరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: నేడు ఇనుపట్రాకా లేఖరులతో మాటాడుతూ శ్రీ ఎర్. సోమప్ప చేనేతవారి కోరికలు వివరించారు. ఈ కోరికలకు సంబంధించిన ఆరు అంశాలను కేంద్ర వాయకులకు సమర్పించామన్నారు.

చేనేత పరిశ్రమ ప్రతినిధివారా వెంటనే శ్రీ సోమప్ప ఇవి చేశారు. ఆయన ప్రధానమంత్రిని, ప్రభుత్వ నాయకులను, కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి, పార్లమెంటు సభ్యులను కలుసుకున్నారు. చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వారికి నివేదించారు.

చేనేత పరిశ్రమ కోరికలను వివరిస్తూ శ్రీ సోమప్ప ఇలా చెప్పారు. 40 సెంటరు, అలోపు కౌంట్ల నూలులపై ఎక్సైజు సుంకాన్ని రద్దు చేయాలి. ఈ రకం నూలు అసు వాడుతున్నవారు, పని బాగా తెలిసినవాళ్లు కారు. వారి ఆర్జన 30—45 రూపాయల లోపు వుంటుంది. వారు సుంకాన్ని భరించలేరు.

'కుటీరం' మరమగ్గాలను ఎక్సైజు సుంకానుంచి మినహాయించారు. ఆ పద్ధతి పోవాలి. ఈ మినహాయింపు వలన పెట్టుబడిదారులు,వ్యాపారులు మిల్లు యజమానులు లాభం పొందుతున్నారు.

పోలీసులు,రాయల్, ఉన్ని వస్త్రాలపైనూ నూలు దళారీగాక, వస్త్రాల దశలో సుంకాన్ని విధించాలి.

ఎగుమతి చేసే సహకార సంఘాలపై రాబడి పన్నును విధించకూడదు.

ఎముకలు కావలెను

ఎరువుల ఫ్యాక్టరీకి భారీయెత్తున మృతక ఎముకలు క్రమము తప్పకుండా సప్లయి కావలసి యున్నది. సప్లయి చేయుటయందు ఆసక్తి గలవారు వెంటనే ఈ క్రింది అడ్రసు వారిలో సంప్రదింపకోరడమైనది.

బాక్సు నెం : 681

C/o ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు సీలుచేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి తేది 5-5-66 సా॥ 4-00 గంటలలోగా చేరునట్లు పంపకోరబడుచున్నవి. ఇతర వివరములను తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుపతి వారినుండి పొందవచ్చును. ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఖరీదు చెల్లించబడునట్లు చలానా దాఖలు పరిచి, టెండరు పెడ్యూళ్ళు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారినుండి పొందవచ్చును. చెక్కులు, రొకడు అందుకొనబడవు.

పనుల నెం.	పని పేరు	ఎస్టిమేటు సొమ్ము	ధరావతు సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు దాఖలు చేయు తేదీ
1	2	3	4	5	6
1.	తిరుమల పాపవినాశనమువద్ద ఉదువులు వేసికొనుటకు గడులు కట్టుట.	రు. 22,000	రు. 1,100	6 నెలలు	రు. 5/-
2.	తిరుమల, శేషాద్రి నగరమునందు కాటేజీలు (20) కట్టుట.	20,000 ఒక్కొక్కటికి	1,000 ఒక్కొక్కటికి	6 నెలలు	5/-
3.	తిరుమల, శంకు మిట్టయందు కాటేజీలు (5) కట్టుట.	20,000 ఒక్కొక్కటికి	1,000 ఒక్కొక్కటికి	6 నెలలు	5/-
4.	తిరుమల, వి. వి. పి. యందు కాటేజీలు (3) కట్టుట.	20,000 ఒక్కొక్కటికి	1,000 ఒక్కొక్కటికి	6 నెలలు	5/-

తిరుపతి, తేది 18-4-66

(సం) కే. ఉమాపతి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తిరుమల - తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు సీలుచేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి తేది 31-5-66 సా॥ 4-00 గంటలలోగా చేరునట్లు పంపకోరబడుచున్నవి. ఇతర వివరములను తిరుమల తిరుపతి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిరుపతి వారినుండి పొందవచ్చును. ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ లేక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా ఖరీదు చెల్లించబడునట్లు చలానా దాఖలు పరిచి, టెండరు పెడ్యూళ్ళు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారినుండి పొందవచ్చును. చెక్కులు, రొకడు అందుకొనబడవు.

పనుల నెం.	పని పేరు	ఎస్టిమేటు సొమ్ము	ధరావతు సొమ్ము	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు దాఖలు చేయు తేదీ
1	2	3	4	5	6
1.	తిరుమలలో కొత్త సత్రము నుండి టి. బి. వరకు గల రోడ్డుకు అస్ఫాల్టింగ్ చేయుట.	రు. 25000	రు. 1,250	4 నెలలు	రు. 5/-
2.	తిరుమలలో బేడి ఆంజనేయస్వామి దేవాలయము వెనుకవైపున రోడ్డు టేర్పాటు చేయుట.	25000	1,250	4 నెలలు	5/-
3.	తిరుమలలో పాపవినాశనము రోడ్డువరకు పాపు డైవర్షన్ రోడుకు సల్దికప్పు చేయుట.	20500	1,025	4 నెలలు	5/-
4.	ఘాట్ రోడ్డునందు ప్రత్యేకమరమత్తులు	68500	3,425	6 నెలలు	5/-
5.	తిరుమలలోని పాపవినాశము రోడ్డునకు ప్రత్యేక మరమత్తులు	29055	1,450	5 నెలలు	5/-

తిరుపతి, తేది 16-4-66.

(సం) కే. ఉమాపతి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



